శృంగారకథ

# నీ తలపే...మైకం

కోరుకొండ వెంకటేశ్వరరావు

విశాఖపట్నం చెంగల్రావుపేట.

ఓ మధ్యతరగతి ఇల్లు.

ఆ ఇంట్లోకి అడుగు పెట్టారు రమేష్ కోసం సుదర్శన్, రఘురాం.

"రమేష్" అంటూ పైనుంచి పిలిచారు. వడివడిగా వచ్చి తలుపు తీసిందొకావిడ.

"రమేష్ కోసం వచ్చామండీ మేం అతని క్లాస్‌మేట్స్‌మి. ఒక్కసారి పిలుస్తారా అతన్ని."

ఆ ప్రశ్నకు జవాబివ్వకుండా ఆమె పక్కకి తప్పుకుంది లోపలికి వెళ్ళమన్నట్లుగా.

మిత్రులిద్దరూ రూమ్‌లోనికి వెళ్ళేసరికి రమేష్ కెమిస్ట్రీ టెక్స్ట్‌బుక్ రుబ్బుతున్నాడు. అమ్మాయిలతన్ని "బుక్‌వర్మ్" అని ఏడిపిస్తుంటారు.

"వాట్ ద హెల్ యు ఆర్ డూయింగ్ ఎలోన్ మై డియర్ ఫ్రెండ్?" అంటూ మిత్రులిద్దరూ విరుచుకు పడ్డారు అతని చేతిలో పుస్తకంచూసి.

"చూడు బ్రదర్! ఈ ప్రపంచమే ఓ పెద్ద పుస్తకం. దానిని తెరచి చూస్తే నీవో విజ్ఞాన గనివి కాగలవు. కాస్త జనరల్ నాలెడ్జ్ సంపాదించు మిత్రమా! లేకుంటే కాబోయే పెళ్ళాం దృష్టిలో వట్టిచవటలా మిగిలిపోతావు. ఆపై నీఇష్టం"

అంటూ చిన్న హితోపదేశం చేశాడు సుదర్శన్.

రమేష్ చిన్నగా నిట్టూర్చాడు.

వీళ్ళిద్దరూ ఎప్పుడూ ఇంతే. చాలా ఫాస్ట్ అండ్ డైనమిక్. తనకూ వాళ్ళలా స్పీడ్‌గా ఉండాలని ఉంటుంది. అమ్మాయిలను జోక్స్ కట్ చేస్తూ తన వెంట తిప్పుకోవాలనిపిస్తుంది కాని తనకేమిటో ఆడది కనిపిస్తే చాలు. ఒళ్ళంతా చెమట కమ్మేస్తుంది అనుకున్నాడు రమేష్.

తన మనసులోని భావాలు పైకి కన్పించనీయకుండా.

"చూడండి నాయనలారా! నేనూ మీలాంటి యువకుడినే. కాకపోతే నాకు కాస్త బిడియం, సంకోచం....అంతే! బహుశ నేను పెరిగిన వాతావరణం వల్ల కావచ్చు. నేనిలా ఇంట్రావర్ట్‌గా మారిపోయాను. నేనూ మీలా చలాకీగా మారాలనే ప్రయత్నిస్తున్నాను. ఆటపట్టించకండి. మీ సలహాలు పూర్తిగా పాటిస్తానని మీకిదివరకే చెప్పానుగా!"

అంటూ నొచ్చుకున్నాడు రమేష్.

"దట్స్ వెరీ ఫైన్ ఆఫ్ యూ రమేష్"

మెచ్చుకోలుగా భుజం తట్టాడు రఘురాం

"ఓసారి కళ్ళు మూసుకోరా రమేష్"

అంటూ ఆజ్ఞ జారీచేశాడు సుదర్శన్. కళ్ళు మూసుకున్న రమేష్ తలపై చేయుంచి

"నీవు డైనమిక్‌గా మారగలవు....మారగలవు....మారిపోతున్నావు.... మారిపోయావు

అంటూ హిప్నటైజ్ చేస్తున్న స్టైల్లో అన్నాడు

ఆ జోక్‌కి ముగ్గురూ శృతి కలిపారు.

ఫ్లాస్కులోని కాఫీ వంచి మిత్రులిద్దరికీ సర్వ్ చేశాడు రమేష్.

. కాఫీ సిప్‌చేస్తూ-

"ఇంతకీ ఒరేయ్ రఘూ! అమ్మాయిలతో అంత క్లోజ్‌గా ఎలా ఉండగలుగుతున్నావురా నువ్వు?" కాస్త బింకంగానే అడిగాడు రమేష్.

అందుకు సమాధానం ఇవ్వకుండా చిన్నగా నవ్వేశాడు రఘురామ్.

"నువ్వయినా చెప్పరా సుధా-జోక్స్ కట్ చేసి అంతే టాక్ట్‌ఫుల్‌గా ఎలా నవ్విస్తున్నావురా వాళ్ళని?"

కుతూహలంగా అడిగాడు రమేష్ సుదర్శన్‌ని.

రఘురాం. సుదర్శన్‌లు ఒకరి వంకమరొకరు చూసుకుని గుంభనంగా నవ్వుకోవడం కప్పులు కిచెన్ లోనికి తీసుకువెళుతున్న రమేష్ గమనించలేదు.

* * *

రమేష్, సుదర్శన్, రఘురామ్. ఏ.జి.యస్.కాలేజీలో బియస్సీ మొదటి సంవత్సరం విద్యార్థులు. రమేష్ చాలా ముభావంగా ఉంటాడు. సుదర్శన్, రఘురామ్ అతనికి పూర్తిగా విరుద్ధం-వాళ్ళిద్దరూ రాకెట్ల నుంచి జాకెట్ల వరకూ ఏ విషయం గురించైనా అవలీలగా మాట్లాడి ఒప్పించగల సమర్థులు. చొరవ, సాహసం, కలుపుగోలుతనం వాళ్ళకి ఆభరణాలు-తమ చలాకీతనం కారణంగా ఎంతో మంది అమ్మాయిల హృదయాలను దోచుకున్నారు. వారితో మాట్లాడడమే ఓ అదృష్టంగా భావిస్తుంటారు కాలేజీ అమ్మాయిలు.

ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్ళిద్దరూ సూపర్ స్మార్ట్ గయ్స్ బోర్‌గా ఉన్నప్పుడు బీర్, చలిగా ఉన్నపుడు విస్కీ, నిద్రరానపుడు అమ్మాయి-ఇవే వాళ్ళ హాబీలు-అమ్మాయిల వేటలో వారి చెల్లెళ్ళ తమ్ముళ్ళను పావులుగా వాడుకోవడం వారి కార్యసిద్ధికి మొదటిమెట్టు.

గత ఆదివారం మార్కెట్‌లో రమేష్‌తో ఉన్న ఓ అందమైన అమ్మాయి వారి దృష్టిలో పడింది-అందుకే వారి ఈరాక. అటునుంచి నరుక్కురావాలని నిశ్చయించుకున్నారు

"ఇంతకీ ఎవర్రా ఇందాక తలుపు తీసినమ్మాయి?"

"ఓహ్! ఆవిడ మావదినెరా. మాన్నయ్య ఎబిసి ఫార్మసెటూ్యకల్స్‌లో రిప్రెజెంటేటివ్‌గా చేస్తున్నాడు."

"ఇంతకీ నీకో అన్నయ్య ఉన్నట్లు మాత్రెప్పుడూ చెప్పలేదే!"

టాపిక్ పొడిగించాలన్నట్టుగా అడిగాడు సుదర్శన్.

"అవసరం రాలేదు" ముక్తసరిగా అన్నాడు రమేష్.

"ఇంతకీ ప్రపంచజ్ఞానం తెలిసేలా చేస్తామని చెప్పారు. కాని ఇంతవరకూ ఉపోద్ఘాతం కూడా ఇవ్వలేదే!"

రమేష్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా

"చూడు రమేష్! నువ్విలా నాలుగుగోడల మధ్య కూర్చుంటే అమ్మాయిలెవరూ విన్నా వెదుక్కొని రారు–స్టెప్ బై స్టెప్‌గా ప్రొసీడ్ కావాలి. ముందుగా నీకో పుస్తకాన్ని గిఫ్ట్‌గా ఇస్తున్నాం. దాన్ని పూర్తిగా చదివి జీర్ణించుకున్నాక తర్వాత స్టెప్ సంగతి చూద్దాం ఓ.కే.!" అంటూ ఓ సెక్స్ పుస్తకాన్ని రమేష్ చేతిలో ఉంచాడు రఘురాం–

"బోల్ట్ ద డోర్ ఆఫ్టర్ వుయ్‌గో. ఓ.కే!

అంటూ వాళ్ళిద్దరూ అక్కణ్ణుంచి నిష్క్రమించారు.

ప్రశాంతమైన సరస్సులోకి ఆకతాయిగా ఓ రాయి విసిరారు–వాళ్ళు చేసిన తప్పు చిన్నది కాదు.



❋ ❋ ❋

తలుపు గడియవేసి వచ్చి పుస్తకం తెరిచాడు రమేష్. యథాలాపంగా పేజీలు తిరగేయసాగాడు. అందులో అక్కడక్కడ శరీ

రంపై ఏ ఆచ్ఛాదనాలేని స్త్రీల ఫోటోలు వివిధ భంగిమలలో కవ్వించే రీతిలో ఉన్నాయి. వాటిని చూసిన రమేష్ గుండె ఒక్కసారిగా లయతప్పి స్పందించింది.

"దర్టీ బుక్ ఆఫ్ సెక్స్" అంటూ ఆ పుస్తకాన్ని ఓ మూలగా విసిరేశాడు. కళ్ళుమూసుకుని పక్కపై వాలి నిద్రపోవడానికి ప్రయత్నించాడు.


కళ్ళు మూసుకున్నా మనసునిండా ఏవో ఆలోచనలు! పుస్తకంలో చూసిన దృశ్యాలే కళ్ళ ముందు కదలాడుతున్న భ్రాంతి!! అంతే.

తున్న శరీరం. కాయకష్టం చేయటం వల్ల మరింత నిగ్గుదేలింది. ఆమె రాళ్లెత్తుతుంటే బంతుల్లాంటి వక్షోజాలను పూర్తిగా దాచలేని జాకెట్ తెగ అవస్థపడుతోంది. బ్రాలెస్

రతీదేవిలా కనిపించలేదు అతనిలో కోర్కె చాలా రోజులుగా ప్రజ్వరిల్లి బుసలు కొడుతోంది. రత్తిని కసిగా వాటేసుకుని ముద్దు ముచ్చట్లు తీర్చుకోవాలని ఉంది. కాని అందరి కూలీల్లాంటిది కాదు రత్తి. పొగరూ వగరూ కాస్త ఎక్కువే!

రత్తి ఈరోజు చాలా విచారంగా ఉంది. దాన్ని అవకాశంగా తీసుకుని,

"ఏంవే, రత్తీ! అట్టాగుండావు?" అంటూ పరామర్శించాడు రాంబాబు. కూలీలందరూ పొద్దు పోవడంతో కూలిడబ్బులు తీసుకుని ఇళ్ళకి పోతున్నారు



కుతూహలం ఇంగితాన్ని జయించగా అందులోని వాక్యాల వెంట కదులుతున్నాయి- అతని కళ్ళు!

రత్తి కూలిపని చేసుకుని బ్రతుకుతుంది. బలమైన అవయవ సౌష్ఠవంతో పిటపిటలాడు

బ్లౌజ్‌లోని అంగాలు ఒక పక్క ఊరిస్తుంటే, బొడ్డుకిందగా కట్టి పైకి బిగించిన చీరె కవ్విస్తుంది మేస్త్రీ రాంబాబుని.

తన సర్వీస్‌లో ఎంతోమంది కూలీలను చూసాడు రాంబాబు. కానీ ఎవరూ రత్తిలా.

దుఃఖంలో ఉన్న రత్తికి రాంబాబు ఓదార్పుగా పలకరించేసరికి మరీ ఏడుపు వచ్చింది.

"చూడు రాంబాబూ! ఆడు పట్నం ఎల్లిపోనాడు నన్నొదిలేసి. కాంట్రాక్టులో ... బు నవుతాడంట" అంటూ బావురుమంది.

అలా ఏడుస్తుంటే ఆమె వక్షోజాలు మరింతగా ఉబ్బి ఎగిరెగిరి పడుతూ సాయంకాలపు ఎండ పడి మిలమిలా మెరిసి రాంబాబుని మరీ కవ్వించాయి.

"నీ కేంటే బయ్యం. నేనుండాగా!" అంటూ ఆమెను గట్టిగా హత్తుకున్నాడు. తన చేతులతో ఆమెను తనవైపుగా లాక్కున్నాడు. రత్తి ఒద్దనలేదు-

"మావ ఎల్లి పోనాడని బయమెందుకే రత్తీ నేనున్నాగా నీకు తోడు" అభయమిచ్చాడు రాంబాంబు.

రాంబాబు వెచ్చని స్పర్శకు రత్తిలోకోర్కె పడగ విప్పింది. అతని చేతిలో ఆమెజాకెట్టు పేలికలై పోయింది. ఆమె కౌగిట్లో రాంబాబు బందీ అయి పోయాడు. అందం, ఆనందం జుర్రుకున్నాక ఎవరింటికి వారు వెళ్ళిపోయారు

కథ చివరి వరకూ ఎక్కడా ఆగకుండా చదివేశాడు రమేష్.

చదువుతున్నంత సేపూ అతనిగుండె చేసే శబ్దం అతనికే వింతగా వినిపిస్తూ ఉంది.

చివరంటా చదివేక అదోరకమైన ఉద్రిక్తతతో ఒళ్ళు తూలిపోతూంది. తలంతానమ్మెటలతో కొట్టినట్లుగా దిమ్మగా ఉంది. నిస్సత్తువగా పక్కపై వాలాడు రమేష్.

ఫస్టుషోకి వెళ్ళివచ్చిన అన్నావదినెలు తలుపు తట్టడంతో ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు. అంతా కలరా ఉంది. ఏదోలాఉంది వెళ్ళి తలుపు తీశాడు రమేష్. ఇక్కడితో అయిపోలేదు-ఇక్కడే మొదలయింది అసలు కథ.

❊ ❊ ❊

భోజనం ఏదోలా అయిందనిపించి మళ్లా తన గదిలోకి వచ్చారు రమేష్, లైట్ తీసి పక్కపై వాలాడు. పుస్తకంలో చదివిన



విల్లలుపుట్టరా?

"నాకు ఇక పిల్లలు పుట్టరంటారా డాక్టర్" దీనంగా అడిగాడు రావ్.

మీ ఆవిడకి పుట్టే అవకాశాలున్నాయి గాని, మీకు మటుకు ఖాయంగాపిల్లలు పుట్టరు" జవాబిచ్చాడు డాక్టర్.

చామర్తి సాయిగంగాధర్
(విజయవాడ)


వాక్యాలు మనసుని జోరీగల్లా దొలిచేస్తున్నాయి

పక్కగదిలో అన్నావదినెలు. నిద్రకుపక్రమిస్తున్నారు. గదిలోంచి ఏవో శబ్దాలు అతని మరింత ఆలజడిని రేపుతున్నాయి. దాహంతో నాలుక పిడచకట్టుకుపోయింది .... నెమ్మదిగా లేచాడు. గది ముందునుంచి వెళుతుంటే అతనిలో కలిగిన వింత కోర్కెను అణచుకోలేకపోయాడు. మరుక్షణం అతని కళ్ళు ఆ గది తలుపుకున్న రంధ్రంలోంచి చూస్తున్నాయి.

గదిలో-కోరికతో నిలువెల్లా దహించుకుని పోతూ నగ్నంగా రెండు సర్పాల్లా మెలికలు తిరుగుతూ పెనవేసుకుంటూ బుసలు కొడుతున్నారా దంపతులు. పక్కగదిలో వయసులో ఉన్న ఓ కుర్రాడు ఉన్నాడని. కనీసం లైట్ తీసేయ్యాలన్న ధ్యాసకూడా లేకుండా ఉద్రేకంతో ఒకరికొకరు పోటీ పడి కోరికతీర్చుకుంటున్నారు.

మానికి విచక్షణలేదు—

ప్రశాంతమైన సరస్సులో రాయివచ్చి విసురుగా పడింది.




వాళ్ళు చేసిన తప్పుచిన్నది కాదు.

రాత్రి ఏ నాలుగుగంటలకో మగతనిద్రలోకి జారుకున్నాడు రమేష్. పొద్దున పదయినా నిద్ర లేవని మరిదిరూమ్‌లోకి వచ్చింది రాజేశ్వరి.

"పొద్దు పోయింది లే రమేష్" అంటూ నిద్రలేపింది.

ఎదురుగా ఉన్న వదినెను చూశాడు. ఆ చూపులో ఇపుడుఏదోమార్పు ఇదివరకటిచూపు కాదు. తనకే కొత్తగా ఉంది.

❊ ❊ ❊

రాజేశ్వరి భర్త వృత్తిరీత్యా మెడికల్ రిప్రజంటేటివ్ కావటంతో వారానికి నాలుగు రోజులు టూరులోనే ఉంటుంటాడు.

మనసు చికాకుగా ఉండటంతోమధ్యాహ్నం క్లాసులు ఎగ్గొట్టి బీచ్‌కి వెళ్ళి అట్నుంచి సరాసరి మళయాళీ సినిమా ఫస్టుషోకి వెళ్ళి పోయాడు రమేష్.

సినిమాలో హీరోయిన్ ఓవ్యభిచారి మధ్య తరగతి కుటుంబంలోంచివస్తుందామె. తండ్రి హృద్రోగంతో మరణించటంతో కుటుంబాన్ని పోషించడానికి సిటీ వస్తుంది హైమ.

అడుగడుగునా ఆమె మగాడి కామానికి గురవుతుంది. ఉద్యోగంకోసం ఓ ప్రైవేట్ కంపెనీకి వెళితే పర్సనల్‌ఆఫీసర్ రవి ఉద్యోగం ఇచ్చి ఆమె పొందుకోరతాడు ఆఫీసుకి ఎటాచ్‌డ్ ఏ.సి. బెడ్‌రూం. యువకుడైన హీరో, ఆమెను లోబరచుకోవడం చాలా సహజంగా జరుగుతుంది.

చల్లని ఏ.సి. గోడలకు ఆమె వళ్ళంతా వింతగా పులకిస్తుంది. రవి చేతుల్లో గువ్వలా ఒదిగిపోతుంది. అతని వెచ్చదనం మరీమరీ కావాలనే వయసు.... పాలలాపొంగే యవ్వనం.... అడిగేవారు లేరన్న ధీమా.... ఎదిరిస్తే బ్రతుకు తెరువు కరువవుతుందన్న భయం.... ఆమెని కరిగిపోయేలా చేశాయి.

మొదటిసారి పురుష స్పర్శ.... ఒళ్ళంతా వింత పులకింత.... ఏదో కావాలన్నతహతహ తనది దోచివ్వాలనే సహజమైన కోర్కె.... కండలు తిరిగిన అతని శరీరం మగతనం.... వెచ్చని కౌగిలింతలకు మైమరచిపోతుంది.

అలా ప్రారంభమైన ఆమె సిటీ జీవితం చివరక్కి ఆమెనో వ్యభిచార గృహానికి చేరుస్తుంది.

తన సంపాదనతో పెరిగిపెద్దయిన ఆమె తోబుట్టువులే నిరాదరిస్తే ఆమె ఆత్మహత్య చేసుకుంటుంది. సినిమా అంతా ముద్దులతోను కౌగిలింతలతోను నడుస్తుంది.

ఉత్తేజకరమైన సన్నివేశాలు వచ్చినపుడు. రమేష్‌లో రక్తం వేడెక్కి గుండె వేగంగా కొట్టుకునేది.

"ఏదో చెయ్యాలి! తనూ ఆ అనుభవాన్ని సొంతం చేసుకోవాలి! ఆ ఆనందాన్ని జుర్రుకోవాలి!" స్థిరంగా అనుకున్నాడు రమేష్.

❊ ❊ ❊

రాత్రి పది గంటలకి తిరిగి వచ్చిన రమేష్‌తో "పొద్దుపోయేదాకా ఎక్కడ తిరిగొస్తున్నావ్?" అంటూ మందలింపుగా అడిగింది రాజేశ్వరి.

ఆమె ప్రశ్నకతను సమాధానంచెప్పకుండా మౌనంగా తన గదిలోకి నడిచాడు.

భోజనం చేస్తూ ఓరగా ఆమెన్ను పరిశీలిస్తున్నాడు రమేష్. అలా చూస్తున్నకొద్దీ ఆమె తన వదినెగా కాక ఓ స్త్రీగా అతనికి కనిపించసాగింది. అన్యమనస్కంగా భోజనం ముగించి లేచాడు రమేష్.

తన గదిలోనికి వెళ్ళి బెడ్‌పైవాలి తెగని ఆలోచనలతో మునిగిపోయాడు.

రఘు, సుదర్శన్‌లు ఇచ్చిన పుస్తకంలోని సంఘటనలు.... రతి, రాంబాబుల సరస సంభాషణలు....సాయంకాలపు కౌగిలింతలు.... క్రితం రాత్రి అన్నా వదినెల శృంగారక్రీడలు పొద్దున సినిమాలో హీరోయిన్ ఒంపుసొంపులు ముద్దులు....రాసక్రీడలు ఒక్కొక్కటే అతని మనసులోకివచ్చి ఆలోచనల తుఫాను రేకెత్తిస్తున్నాయి.

"నాలుగు గోడలమధ్య కూర్చుంటే ఏ అమ్మాయి నీ ఒటిలో వచ్చివాలదు భాయ్. కాస్త చొరవ తీసుకోవాలి" రఘురాం మాటలు చెవిలో మారుమ్రోగుతున్నాయి.

ఆ అనుభవం కావాలి! అని రెచ్చిపోతోంది మనసు. ఇక ఆగలేనట్లుగా పక్కగది వైపుగా కదిలాడు రమేష్


మెల్లిగా నడుస్తూ బోర్లించిఉన్న గ్లాసును తన్నడంతో—

"ఎవరూ" అంటూ లేచివచ్చిందిరాజేశ్వరి

"నేను రమేష్‌ని" అంటూ ఆమెనుగట్టిగా వాటేసుకున్నాడు బలంగా ఆమెని తనవైపుగా తిప్పుకున్నాడు.

అనుకోని ఈ హఠాత్పరిణామానికి ఆమె కాస్త కంగారుపడింది.

"రమేష్! ఏమిటిది. వదులు!" అంటూ గింజుకుంది.



స్వయంకృషి

'నేను స్వయంకృషితో పైకివచ్చాను అంది రాధ.

"ఏం చేసావు? అడిగింది పద్మ.

"వ్యభిచారం" చెప్పింది రాధ.

పద్మశ్రీ
(మాణిక్యారం)

ఆమె రమేష్ చేతిలో బిగిసిపోయేదే; కాని అంతలోనే ఆమె తేరుకుంది.

బలాన్ని కూడదీసుకుని అతన్ని దూరంగా నెట్టి చెంపపై ఛెళ్ళున కొట్టింది.

"యూ, ఇడియట్, స్కౌండ్రల్. బుద్ధి లేదూ నీకు. పశువులా ప్రవర్తిస్తావా?"

వగరుస్తూ ఆవేశంగా అంది రాజేశ్వరి తలదించుకుని అపరాధిలా నిలుచుండిపోయాడు రమేష్. మనిషి నిలువెల్లా వణికిపోతున్నాడు.

"రమేష్! ఏ దెయ్యం ఆవహించింది నిన్నీవేళ? ఎందుకిలా ప్రవర్తించావ్? వదినంటే తల్లిలాంటిదికదా! అలాంటిది ఈ వదిలో నీకు తల్లి కనిపించలేదా? నన్ను ఓ పరాయి స్త్రీలా భావించే స్థాయికి దిగజారావంటే నాకు ఏడుపొస్తుంది రమేష్. నేను దగ్గరుండి సాయం చెయ్యనిదే ఏ పనీ చేసుకోలేని నీకు ఇలాంటి బుద్ధి ఎందుకు పుట్టిందిరా బాబూ?"

ఆవేశంతో హిస్టీరిక్‌గామారి ఆమె తన తలను చేతుల్లో ఉంచుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది.

మంత్రముగ్ధుడిలా రమేష్ అక్కణ్ణుంచి కదిలాడు. అతని కళ్ళు అశృపూరితాలై ఉబికి వచ్చే ఆవేదనకు ప్రతీకగా నిలిచాయి. అపరాధ భావనతో తలవంచుకుని అడుగులో అడుగు వేసుకుంటూ ఆమెన్ను సమీపించాడు.

మాటలురాని మూగవేదనతో భోరుమంటూ ఆమె కాళ్ళను చుట్టేసి గట్టుతెగిన ప్రవాహంలా వెక్కి వెక్కి ఏడుస్తూ ఉండిపోయాడు చాలాసేపు.

ఫ్రెండ్స్ ఇచ్చిన ఓ చౌకబారు సెక్స్ పుస్తకం తనని వివేకహీనుణ్ణి చేసింది. ఎంత అజ్ఞానిగా ప్రవర్తించాడు.

అతని కళ్ళనుండి కన్నీరు ధారగా పడి మలినమైన అతని మనసును ప్రక్షాళన చేస్తున్నట్లుగా ఉంది.

అతనినా స్థితిలో చూసిన రాజేశ్వరి మనసు ఆర్ద్రమైంది.

"యు ఆర్ మై స్వీట్ ఛైల్డ్. ఐ నో యిట్" అంటూ అతని నుదిటిపై చిన్నగా స్పృశించింది.

"చూడు రమేష్! చెడు స్నేహం మంచిది కాదు. మంచి ఫలితాలనివ్వదు. నువ్వు బాగా చదివి గోల్డు మెడల్ సంపాదించాలన్నదే మీ అన్నయ్య ఆశయం. అదే ఈ వదినె ఆశ కూడా. మా కోర్కె నెరవేర్చగలవనే అనుకుంటున్నాను"

"అలాగే వదినా! మీ కోర్కె తప్పక నెరవేరుస్తాను. జరిగిన దానికి నన్ను మనఃస్ఫూర్తిగా క్షమించు వదినా. దయచేసి అన్నయ్యతో...."

"ఏ ఆలోచనలు పెట్టుకోక ఇదివరకులా చక్కగా, బుద్ధిగా చదువుకో బాబూ!" అంటూ ఆమె అక్కడ్నుంచి నిష్క్రమించింది.

క్షమించరానిదే అతను చేసిన నేరం అయినా ఆమె అతడిని క్షమించింది. ❊

